క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి

ఒంగోలు వన్‌టౌన్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం సమర్థవంతంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ కన్వీనర్ ఎ దేవ కుమార్ అన్నారు. ఒంగోలులోని మీడియా కెమెరామెన్ అసోసియేషన్ హాలులో మంగళవారం బడ్జెట్ వాచ్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, కరవది సుబ్బారావు, డాక్టర్ ఈగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేకూరపాడు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఎన్నిక

నాగులుప్పలపాడు: మండలంలోని చేకూరపాడు గ్రామంలో మంగళవారం బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి మేరగు నాగార్జున పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కసుకుర్తి మహేష్, ఉపాధ్యక్షుడిగా పైన మోషే, బెంగళూరు మంగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాయపూడి మురళి, పోకూరి హరిబాబులతో పాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు కార్యక్రమంలో స్టేట్ పార్టీసంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, కందుల డానియల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

మాలల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

ఒంగోలు వన్‌టౌన్: రాజ్యాంగ పరిరక్షణ పేరుతో చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ పాదయాత్ర చేస్తున్న మాల ఉద్యోగుల సంఘం యాత్రను ఒంగోలులో పోలీసులు అడగడుగునా అడ్డుకున్నారని నీలం నాగేంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ర్యాలీకి మైక్ పర్మిషన్ లేదని, వన్‌టౌన్ సీఐ నాగరాజు ఇబ్బందులకు గురి చేశాడన్నారు. పోలీసు ఆంక్షలు, బెదిరింపుల మధ్య ర్యాలీని నగరంలో నిర్వహించినట్లు తెలిపారు. హెచ్‌సీఎం కళాశాల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ వచ్చేసరికి మరి కొంతమంది పోలీసులను, అధికారులను పిలిపించి ట్రాఫిక్ అంతరాయం పేరుతో నిరంకుశంగా వ్యవహరించారన్నారు. పార్లమెంట్‌లో చట్టం చేయాల్సి ఉన్నా అలా జరుగకుండా సుప్రీంకోర్టు ద్వారా ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణను చేయించారని విమర్శించారు.

ఎస్ఎస్ఎన్ కాలేజీలో కల్చరల్ ఫెస్ట్



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ఒంగోలు సిటీ: నగరంలోని మంగమూరు రోడ్‌లో ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ఈఫోరియా కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీసీ–2025 మార్చిలో జిల్లా ఫస్ట్ వచ్చిన నల్లూరి సావిని 467 విద్యార్థికి రూ.25 వేల చెక్‌ను, 460 మార్కులు పైన వచ్చిన 17 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివానందరెడ్డి, అకాడమిక్ డీన్ ఎమ్ జనార్దన్ రెడ్డి, చైర్మన్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలు





మండపానికి తరలించేముందు హారతి ఇస్తున్న చిన్నారులు

పార్వతీ తనయా.. పూజలందుకోవయ్యా!



వినాయకుడి విగ్రహానికి రంగులద్దుతున్న యువతి



పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీలో డీఆర్‌ఓ ఓబులేసు

- నిమజ్జనమే కాదు.. ఆగమనం కూడా వేడుకే
- స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ
- నగరంలో 12 అడుగుల నుంచి 15 అడుగుల వరకు భారీ గణనాథులు
- డీజేలతో ట్రెండీగా మార్చేస్తున్న యువత

ఒంగోలు మెట్రో: విఘ్నాలను తొలగించేవాడు, పార్వతీ పుత్రుడు, లంబోదరుడు, సర్వసిద్ధి వినాయకుడు గణపతి నవరాత్రి ఉత్సవ సందర్భంగా భక్తులు పూజలు అందుకోడానికి సిద్ధమయ్యాడు. బుధవారం వినాయక వినాయక చవితి పురస్కరించుకొని మంగళవారం భక్తుల పూజా సామగ్రి, పత్రి కొనుగోలు చేస్తూ నగరవాసులు సందడిగా కనిపించారు. ఒంగోలు నగరంలో భారీ మండపాలు భారీ విగ్రహాల ఏర్పాటు చేశారు. నగర వ్యాప్తంగా గణపతి నవరాత్రుల శోభ సంతరించుకుంది. చవితి పూజలు అందుకునేందుకు మట్టి వినాయక విగ్రహాలు సిద్ధమయ్యాయి. నిర్వాహకులు వాటిని కొనుగోలు చేసి వాహనాలపై తరలిస్తుండగా నగరవాసులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. విభిన్నంగా కనిపించే గణనాథులను చూసి నగరవాసులు తమ సెల్ ఫోన్లో బంధిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణ పర్యావరణాన్ని కాపాడుదాం అని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తెలియజేస్తున్నారు. ఈసారి మాత్రం యువతరం కొత్తగా ఆలోచించి ట్రెండ్ సెట్ చేస్తున్నారు. వినాయక విగ్రహాలను తయారీదారుల నుంచి తాము ఏర్పాటు చేసుకున్న మండపాల వద్దకు వేడుకగా తీసుకురావడం, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకడం సంగీత, నృత్య, బాణసంచాతో గణనాథుని వైభవంగా స్వాగతం పలుకుతున్నారు. నగరంలోని ముఖ్య వీధుల్లో 12 నుండి 15 ఎత్తయిన గణేష్ విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. - ఫొటోలు సాక్షి ఒంగోలు



వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీలో మహిళలు



మట్టి వినాయకులను కొనుగోలు చేస్తున్న ప్రజలు



వినాయకుడి విగ్రహాలను మండపంకు తరలిస్తున్న యువకులు



మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ



కొనుగోలుదారులతో కిక్కిరిసిన నగరంలోని కొత్తమార్కెట్ ప్రాంతం



వినాయకుడి పూజలకు వివిధ రకాల పత్రిని కొనుగోలు చేస్తున్న ప్రజలు



పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో వెంకాయమ్మను గజమాలతో సత్కరిస్తున్న మాజీ మంత్రి నాగార్జున, బ్రహ్మానందరెడ్డి, నాయకులు



జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఒంగోలు నియోజకవర్గ నాయకులు

చీమకుర్తి/ఒంగోలు సిటీ:

ప్రకాశం జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చీమకుర్తిలోని వారి నివాసం, బూచేపల్లి కమలాకర్ పార్కు వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జ్ చుండూరి రవిబాబు, పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపట్నం మండల ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, నరాల రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉన్నం జనార్దన్, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి భూమిరెడ్డి రమణమ్మ, మాధవి, ముప్పవరపు వాసు, పులుసు సురేష్, దేవా, పీటర్, పృథ్వీ, సాయి, నాయకులు, కార్యకర్తలు వెంకాయమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

జెడ్పీచైర్‌పర్సన్‌ను సత్కరించిన నియోజకవర్గ నాయకులు..

జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, జిల్లాలోని పలు మండలాల నుంచి జెడ్పీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్ బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, కఠారి శంకర్, చీమకుర్తి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, స్థానిక మండల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు బూచేపల్లి వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ



కిరణ్‌కుమార్‌ని పరామర్శిస్తున్న మేరుగు నాగార్జున

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్): మండలంలోని వేములపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర మేధావుల సంఘం జాయింట్ సెక్రటరీ మండవ కిరణ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మంగళవారం సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు నాగార్జున కిరణ్‌కుమార్ ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ మండల సులోచన, వెంకటనారాయణ, సర్పంచ్ విజయలక్ష్మి, వాకా కోటిరెడ్డి, సుబ్బారావు, నాగేశ్వరావు, నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో 30న జాబ్ మేళా

ఒంగోలు వన్‌టౌన్:

జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హీరో మోటో కార్ప్, ఎంఆర్ఎఫ్ రిలయన్స్, జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్‌లలో మెషిన్ ఆపరేటర్, ప్రొడక్షన్ ట్రైనీ, అసెంబ్లింగ్ ఆపరేటర్, జియో ఫైబర్ ఇంజినీర్, మేనేజర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, తదితర సెక్టార్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు, టెన్త్, ఐటీఐ, ఇంటర్మీడియెట్, డిప్లమో, డిగ్రీ చేసిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి వారి అర్హతను బట్టి రూ.10 వేల నుంచి రూ.19,500 వరకూ వేతనాలు ఉంటాయన్నారు. జీతంతో పాటూ ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. ఇంటర్వ్యూకు వచ్చే వారు ఆధార్‌కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లతో 30వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ఇతర పూర్తి వివరాలకు 08592 281776 అనే నంబరును కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలన్నారు.

మోసం చేయడం బాబుకు అలవాటే..



11వ డివిజన్ అధ్యక్షుడు కిరిటీని అభినందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రవిబాబు



8వ డివిజన్‌లో రవిబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

- ఊకదంపుడు ప్రచారంతో మోసం చేయడమే చంద్రబాబు నైజం
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు ధ్వజం

ఒంగోలు సిటీ: ఉపన్యాసాలు, ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఒంగోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఒంగోలు పట్టణంలోని 11, 8వ డివిజన్లలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకరరావు ఆధ్వర్యంలో డివిజన్ నాయకుల పరిచయ కార్యక్రమం జరిగింది. 11వ డివిజన్ అధ్యక్షుడిగా కే కిరీటి, 8వ డివిజన్ అధ్యక్షుడిగా తేళ్ల గిఫ్ట్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు పేరు చెబితేనే అందరికీ గుర్తు వచ్చేది వెన్నుపోటేనన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు అవి తీర్చకుండా ప్రతి ఇంటిని మోసం చేశారని విమర్శించారు. ఎంతసేపటికీ వైఎస్సార్ సీపీ నాయకులపై విమర్శలు చేయడం తప్ప ఇచ్చిన హామీలను తీర్చాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు లేనట్లు కనిపిస్తోందన్నారు. చంద్రబాబు చేసిన మోసాలను ప్రతి గడపకు తీసుకువెళ్లాలన్నారు. ఎన్నికల్లో అలివిగాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కూటమి సర్కార్ ప్రభుత్వ పథకాల్లో కోత పెట్టి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. నడవలేని స్థితిలో ఉన్న వారి పింఛన్లు సైతం తొలగించారని ఆరోపించారు. అర్హతే కొలమానంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో 11వ డివిజన్ నాయకులు, ఎస్.శ్యాంసాగర్, రాష్ట్ర మైనార్టీ సెల్ పి. ఇస్సాక్, కన్వీనర్ శివాజీ, కుశాల్ సింగ్, టి.ఆనోష్, పి.అభిషేక్, ఎస్.జ్ఞాన సుందర్, మనోరంజన్, ఆల్ఫ్రెడ్ ప్రభు కుమార్, వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్, కిరణ్, నెహెమియా, నిస్సీ, భాను కిరణ్, వినోద్ కన్నా, కె.అభిషేక్ బాబు, 8వ డివిజన్ నాయకులు యోహాను, రాకేష్, చిన్నబాబు, నెహ్యామి, జాన్, రవీంద్ర, తేళ్ల అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణతో దేశ విభజన జరిగే అవకాశం

ఒంగోలు వన్‌టౌన్: దేశంలో ఎస్సీల వర్గీకరణ వలన దేశ విభజన జరిగే అవకాశం ఉందని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ అన్నారు. మాల ఉద్యోగుల సంఘం, మాల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 3న కుప్పంలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పాదయాత్ర మంగళవారం ఒంగోలుకు చేరుకుంది. ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి, మాల ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్, చింతా మోహన్‌లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మాలలు ఎక్కువన్నారు. తుల్లిబిల్లి అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. మాలల ఓట్లతో గెలిచిన చంద్రబాబు వారిని పట్టించుకోవడంలేదన్నారు. తమిళనాడులో 3 శాతం, పంజాబ్‌లో 5 శాతం రిజర్వేషన్‌లు పెంచారన్నారు. రాష్ట్రంలో రిజర్వేషన్లును పెంచాలన్నారు. జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. క్రిమిలేయర్ వలన అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, కొప్పోలు ఏడుకొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి

మద్దిపాడు: ఆసుపత్రి అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించుకుని ఆసుపత్రి పేరు నిలబెట్టాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్‌కు కొంచెం ఎక్కువ వెచ్చించి పారిశుధ్య కార్మికులతో పనులు చేయించుకోవాలని ఆమె ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్‌కు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ఇస్తున్న నిధులు పూర్తిగా వినియోగించుకుని రోగులకు మంచి సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, ఆసుపత్రి అభివృద్ధి నిధులు రూ.60 వేలు ఉన్నాయని, ఆసుపత్రిలో కావాల్సిన శానిటేషన్, రికార్డులు పేపర్లు తదితర స్టేషనరీ సామాను రిపేర్లకు అయిన ఖర్చులు తీర్మానాలు రాసి ఎంపీపీకి చదివి వినిపించారు. ఎంపీడీఓ వీ జ్యోతి, మహిళా సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్ కుమార్ సంతకాలు చేసి తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో వారి వెంట ఏఓ వరప్రసాద్, సూపర్వైజర్ బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్‌గా నిడమానూరి



కళ్యాణ చక్రవర్తిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఒంగోలు సబర్బన్: బీజేపీ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్‌గా జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తికి రాష్ట్ర పదాధికారుల కమిటీలో చోటులభించింది. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్య కల్యాణ్ చక్రవర్తిని జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఒంగోలులోని చెన్నకేశవ మాన్యంలో వికసిత్ భారత్ ట్రస్ట్ ఆఫీస్‌లో భారీ గజ మాలలతో సత్కరించారు. బీజేపీని రాష్ట్రంలో, జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు కళ్యాణ్ చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, లీగల్ సెక్రటరీ ఆంజనేయులు బొద్దులూరి, యువమోర్చ దామోదర్, జిల్లా సెక్రటరీ విజయరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్ 2.0తో మెరుగైన సేవలు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

ఒంగోలు టౌన్: ఆర్‌సీహెచ్ పునరుత్పత్తి, శిశు ఆరోగ్య పోర్టల్ వెర్షన్ 2.0 ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన డిజిటల్ ప్లాట్‌ఫాం అని, దీనిని దేశవ్యాప్తంగా ప్రసూతి, శిశు, పునరుత్పత్తి ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు రూపొందించారని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సర్వజన మెడికల్ కాలేజీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహిస్తున్న శిక్షణలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్యాడర్లలో ఉన్న వారికి శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, డీపీఎంఓ డాక్టర్ వాణిశ్రీ, ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి, డాక్టర్ కమలశ్రీ, వ్యాధి నిరోధిక టీకాల అధికారి, ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారులు డాక్టర్ రాహుల్, డాక్టర్ సుజన, డి.పి.ఓ. సుబ్బలక్ష్మి, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.